ముమ్మిడివరం పోరులో నువ్వా నేనా

పొన్నాడ-దాట్ల ఢీ అంటే ఢీ

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం జనరల్ నియోజకవర్గంలో ఎన్నికల పోరు అధికారికంగా ఆరంభం కాకున్నా అనధికారికంగా ఎప్పుడో ఆరంభం అయ్యింది. పోటీ అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశం మధ్యే అయినా ఇద్దరు కొదమ సింహాల్లాంటి నాయకుల మధ్య పోటీ

రసవత్తరంగా సాగనుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ప్రతిపక్షనేత దాట్ల బుచ్చిబాబు మధ్య ప్రధానంగా పోటీ జరగనుంది. జనసేన నాయకుడు పితాని బాలకృష్ణ పోటీ నుండి తప్పుకోవడంతో బుచ్చిబాబుకు కొంత తలపోటు తప్పిందని తెలుగు తమ్ముళ్లు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నా ముమ్మిడివరం ఎన్నికల పోరుపై దాదాపు వందకోట్ల పందాలు జరుగుతాయి. నాలుగు మండలాల్లో విస్తరించి ఉన్న ముమ్మిడివరం నియోజకవర్గంలో 2 లక్షలకు పైగా ఓట్లు కలిగి వున్నప్పటికి గెలుపు మాత్రం వేల ఓట్ల తేడా మాత్రమే ఉంటుంది. జనాదరణలో ఒకరికి ఒకరు తీసిపోని నాయకులైన పొన్నాడ వెంకట సతీష్ కుమార్, దాట్ల బుచ్చి బాబులు మహా ఉద్దండులే. ఇద్దరిలో ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి పనుల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడే పొన్నాడ, దాట్ల బుచ్చిబాబు రాజకీయం ఎన్నికల వరకే పరిమితం చేసి తరువాత అభివృద్ధికి అంకితమయ్యే వీరు రాజకీయాలు చేయరా అంటే నివురుగప్పిన నిప్పులా వుండే వీరి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే వివాదాలు నిత్యం రగులుతూనే ఉంటాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే పొన్నాడ అభివృద్ధి పనులు జగనన్న పథకాలు పంచామన్న ధీమాతో వున్నా ఆయన్ని కొన్ని గతకాలపు వివాదాలు వెన్నాడుతూనే ఉన్నాయి. వాటిని రూపుమాపుకోకుంటే ఎన్నికల్లో ఇబ్బందులు తెస్తాయని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ప్రతిపక్ష దాట్ల బుచ్చిబాబు నుండి గట్టిపోటీ ఎదుర్కొవాల్సిన పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ఎస్సీలు, మత్స్యకారులు, శెట్టిబలిజలు, కాపులు అధిక ఓటుబ్యాంక్ కలిగిన ముమ్మిడివరంలో ఈ వర్గాలు రాజకీయ చక్రం తిప్పుతాయి. దాట్ల బుచ్చిబాబు ఇప్పుడిప్పుడే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయారన్న సానుభూతి పవనాలు గట్టిగా పని చేస్తున్నాయని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో తన ఓటమికి దారితీసిన కారణాలను బేరీజు వేసుకుంటూ మళ్లీ అలాంటి సంఘటనలు పునరావృతం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇద్దరు నాయకులు డబ్బుని మంచినీళ్ల మాదిరి వెదజల్లినా బలమైన ప్రత్యర్థుల్ని ఢీ కొట్టి గెలవడం ఇద్దరికి కత్తిమీద సామే.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృష్ణకుమారి

విశాలాంధ్ర - మామిడికుదురు : గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయిస్ యూనియన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మామిడికుదురుకి చెందిన జగతా వీర కృష్ణ కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెకి ఏపి గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్రామి రెడ్డి నుండి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. మామిడికుదురు గ్రామానికి చెందిన కృష్ణ కుమారి అమలాపురం శ్రీరామ్‌నగర్ వార్డు

సచివాలయంలో వెల్ఫేర్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కృష్ణ కుమారిని పలువురు సచివాలయం ఉద్యోగులు అభినందించారు.

ఆమ్ ఆద్మీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వరప్రసాద్

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : విద్యావంతుడు, అభివృద్ధి ప్రదాత, నిస్వార్థ రాజకీయ నాయకుడు, రిటైర్డ్ ఏఎస్ఐ యంగల వరప్రసాద్ ను రాజమండ్రి పార్లమెంటు కొవ్వూరు నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించారు. ఆయన కొవ్వూరు మండలం నందమూరి గ్రామంలో జన్మించారు. ఎస్సీ వర్గానికి చెందిన ఆయన ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కొవ్వూరు

నియోజకవర్గంనుంచి ఆమ్ ఆద్మీ పార్టీ తరఫునపోటీ చేయడం కొవ్వూరు రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

7న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు ఎంపీపీ కేవీకే దుర్గారావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కృష్ణంరాజు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జయహో బీసీ సభకు తరలి వెళ్ళిన నాయకులు

విశాలాంధ్ర - సీతానగరం: జయహో బిసి సభకు నాయకులు తరలి వెళ్లారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో టీడీపీ బిసి నాయకులు మంగళవారం జయహో బిసి సభకు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ టీడీపీ

అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా బిసి లకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపుతోనే మళ్ళీ బిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగాన చినపోసియ్య, పుక్కాల శ్రీను, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ బుద్ధి చెప్పాలని పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మామిడికుదురు మండలం నగరం గ్రామంలో మంగళవారం జాలెం సుబ్బారావు మాట్లాడుతూ ఏపీ సెక్రటేరియట్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు తాకట్టు పెట్టి ప్రభుత్వం రుణం పొందటం అనేది దుర్మార్గమైన

ఆలోచన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలని ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తుండటం సిగ్గుచేటని జాలెం సుబ్బారావు ఎద్దేవా చేశారు.

గ్రామ స్వరాజ్య భావన నిజం చేసిన జగన్

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం

చేసిచూపించలేకపోయిన గ్రామ స్వరాజ్య భావనను నిజం చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రతీ గ్రామంలో 2000 మందికి ఒక గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ నిర్మించి ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందాలంటే మండల కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే పరిస్థితిని సమూలంగా మార్చివేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

నిబద్ధతతో ఎన్నికలు నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి బాధ్యతలను కేటాయించామని, వాటిని పూర్తి నిబద్ధత కలిగి నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం ఎన్నికల విధులు, బాధ్యతలు పై కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో కలిసి కలక్టరేట్ అధికారులు, సిబ్బంది తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్

మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికలలో నిర్వహించే విధులను చట్టబద్ధత తో కూడి సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాధ్యతలను కేటాయించామన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్స్ సెల్‌తో సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి సమన్వయకర్తగా కీలకమైన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన తదుపరి ఆయా పనులను ఎటువంటి జాప్యం కు తావులేకుండా చేపట్టడం జరగాలని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఏవో - బివిఏస్. రామారావు, కలక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధి విధానాలపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల నిర్వహణ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అవసరమైన అవగాహన, ఏర్పాట్లు

పటిష్టంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న లోక్ సభ, అసెంబ్లీ సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ అధికారులు, సిబ్బంది, సర్వీస్ ఓటర్లుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు కల్పన అంశంపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ మందిరంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికాశుక్లా, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య హాజరై పోస్టల్ బ్యాలెట్ పోల్ మేనేజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ కు అర్హులైన అధికారులు, సిబ్బంది డేటా, ఫెసిలిటీ సెంటర్ నిర్వహణ, ఫారం-12, 12డి, బ్యాలెట్ పేపర్, సర్వీస్ ఓటర్లకు ఈ-పోస్టల్ బాలెట్ తదితర అంశాలపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి తిప్పేనాయక్, అదనపు ఎస్పీ జేఎస్వీ భాస్కరరావు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే సీతారామరావు, డీఎం అండ్ హెచ్వో డా జే నరసింహ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భర్త చేతిలో భార్య హతం

విశాలాంధ్ర-కొవ్వూరు : భర్త చేతుల్లో భార్య హతమైన సంఘటన కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో చోటుచేసు కుంది. మంగళవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మద్దూరు గ్రామానికి చెందిన సంద్ర

వీరబాబుకు అత్తిలి గ్రామానికి చెందిన లావణ్య సాయి దీపికతో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ డబ్బులు విషయమై ఘర్షణ జరుగుతూ ఉండేది. వారం రోజులుగా డ్వాక్రా లోను కట్టడానికి భార్య భర్త వీరబాబును డబ్బులు అడుగుతోంది. మంగళవారం భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో భర్త వీరబాబు చేతితో భార్య దవడపై గట్టిగా కొట్టడంతో ఆమె మాట లేకుండా పడిపోయింది. ఈ విషయాన్ని భర్త వీరబాబు అత్తిలిలో ఉన్న అత్తమామలకు తెలియజేశారు. వారు వచ్చేవరకు భార్య మృతి చెందిన విషయాన్ని కూడా దాచిపెట్టాడు. వీరబాబు అత్తమామలు మాట్లాడుతూ అల్లుడికి మద్యం, జూదం అలవాటు ఉందని చెప్పుకొచ్చారు. సంఘటన స్థలాన్ని కొవ్వూరు డిఎస్పి కెసిహెచ్ రామారావు రూరల్ సీఐ టి. శ్రీనివాసరావు, సిబ్బంది సందర్శించారు. భర్త వీరబాబును,తల్లిదండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సంక్షేమం అభివృద్ధి జగనన్న ఎజెండా

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామంలో, బాపన్నదొర కాలనిలో రూ.25లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ.20లతో అభివృద్ధి పరిచిన పార్కు ఆంజనేయ నగర్‌లో, రూ.5లతో అభివృద్ధి పరిచిన పార్కు ప్రారం

భోత్సవం కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కురసాలసత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ఎజెండా గా ముఖ్యమంత్రి జగనన్న పనిచేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం కాలనీవాసులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ గగరిన్, మార్కెట్ డైరెక్టర్ రేఖ అబ్రహం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దవులూరి రమణ, ఏఈ వాసుదేవరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గంజా సత్తిబాబు, నాయకులు నూకల కొండలరావు, పెద్దింటి లక్ష్మణరావు, ధర్మారావు, కర్రి చక్రధర్, సత్తి చిన్నారి, బాపన దొర కాలనీ అసోసియేషన్ సభ్యులు కట్ట జగన్మోహన్ కిషోర్, దుర్గారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీసీసీ అధికార ప్రతినిధిగా సురేష్ బాబు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం సురేష్ బాబు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినదుకు ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకి సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజుకి, ఏపీసీసీ వర్కింగ్

ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌కి, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావుకి, ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయికి , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధి శిక్షణపై సిఎస్‌సితో కిట్స్ కళాశాల ఒప్పందం

విశాలాంధ్ర - పెద్దాపురం : విశాఖపట్నం సీఎస్‌సీ అకాడమితో మండలంలోని దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మంగళవారం పరస్పర ఉపాధి నైపుణ్య శిక్షణపై ఒప్పందం కుదుర్చుకున్నారు. సీఎస్సి అకాడమి సలహాదారు రామ్మోహనరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధులు ఒప్పంద పత్రాలను అందకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు త్రీడి ప్రింటింగ్, రొబెటిక్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ఉపాధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను కల్పించేందేకు ఈ శిక్షణ దోహదపడుతుందని రామ్మోహనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రిసెర్చ్ డవలప్మెంట్ సీనియర్ అడ్వైజర్ డాక్టర్ మురళికృష్ణ, ఏఓ జెన్నిబాబు తదితరులున్నారు.

ఇండియా కూటమి బహిరంగసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజోలు : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 2024 ఎన్నికలలో కేంద్రంలో నరేంద్ర మోడీనీ గద్దె దింపి ఇండియా కూటమికి పట్టం కట్టాలని ఇండియా కూటమి నాయ కులు పిలుపు నిచ్చారు. మల్కిపురంలో

మంగళవారం సిపిఐ నాయకులు గెడ్డం ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ మార్చి 12వ తేదీన మలికిపురంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ, పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్ర మల్యాద్రి హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాలను తాపీ మేస్త్రీల సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలన్నారు. పేద లకు ఇచ్చిన అసైన్డ్ భూములను ఏవిఆర్ కంపెనీ కబంధ హస్తాల నుండి కాపాడాలని దేవాదాయ ధర్మాదాయ రైతులకు ఈ భూముల నుండి ఆదాయం లేనందున శిస్తులను రద్దు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రరాజు గోపాలకృష్ణం రాజు, సిపిఎం నాయకులు పీతల రామచంద్రరావు, కాకర రాజ్ కుమార్ కాంగ్రెస్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన కేశవ శెట్టి, సిపిఐ నాయకులు జంపన ప్రసాదరావు, నల్లి బుజ్జి బాబు, దేవ సురేష్ బాబు, చెల్లుబోయిన తాతారావు, పుల్లెల ఆనంద్, వై వెంకట్, దొండపాటి చిట్టి రాజు,ఆకన నాగేశ్వరరావు, గేదెల తిరుపతి, సకిలే శ్రీనివాస్, ఉచ్చులు బాలాజీ, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామ శివారున అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని మంగళ వారం రాజమహేంద్రవరం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విజిలెన్స్ ఎస్పీ కేవీ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు సిఐ

టి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జొన్నాడ శివారు ఎస్ మలుపు వద్ద పహారా నిర్వహించారు. కృష్ణాజిల్లాలోని పామర్రు పరిసర ప్రాంతాల్లోని శ్రీ గౌతమ్ రైస్ అండ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ నుండి ఏపీ 16 టివై 6542 నెంబరు గల లారీ వాహనంపై కాకినాడకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు అధికారులు దాడి చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సుమారు 500 బస్తాలతో కూడిన 25 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ పి.రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ రేషన్ బియ్యాన్ని తరలింపుకు పాల్పడినట్లు భావిస్తున్న జి. రమేష్ బాబును అదుపులోకి తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ బియ్యాన్ని ఏంఎస్‌ఓ ఎస్ కే అలీషాకు అప్పగించగా లారీని ఆలమూరు పోలీసులకు అప్పగించారు. సీజ్ చేసిన బియ్యాన్ని మండపేట ప్రభుత్వ గోదాములకు తరలించారు. ఈ మేరకు ఎస్సై శ్రీను నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఓ బార్గవ్ మహేష్, సిబ్బంది లోవరాజు, కిషోర్, వీర్రాజు పాల్గొన్నారు.

వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించాలని ఎంపీడీవో మేరీ రోజ్ అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన ఆలమూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి

కలిపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని, అవసరమైతే చేతిపంపులను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. ఇంచార్జ్ ఆర్డబ్ల్యుఎస్ ఏఈ పద్మ, ఈవోపీఆర్డీ రాజ్ కుమార్, ఏవో రామ స్వరూప్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురి మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని వడ్డీ వారి పేట సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మరణించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పల్లం కుర్రుకు చెందిన కర్నేడి లక్ష్మణ్ అతను స్నేహితుడు సూర్య తేజతో కలిసి కెటిఎమ్ మోటార్ సైకిల్ పై అతివేగంగా బలుసు తిప్ప నుండి పల్లంకుర్రు వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న స్థానిక వైద్యుడు మట్ట సిద్ధార్థ గౌతమ్ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కెటిఎమ్ డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మణ్ అక్కడికక్కడే చనిపోగా తీవ్రంగా గాయపడిన సిద్ధార్థ గౌతమ్, అతని భార్యను స్థానికులు కాట్రేనికోన పీహెచ్సీకి తరలించారు. అక్కడి నుండి అమలాపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గౌతమ్ మంగళవారం తుది శ్వాస విడిచినట్లు బంధువులు తెలిపారు. ఆయన భార్య పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు తెలిసింది.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - గోపాలపురం : జీడిమామిడి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించుకోవాలని బాపట్ల జీడిమామిడి పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం గోపాలపురంనకు చెందిన రైతు జీడి మామిడి సాగులో అధిక దిగుబడులు సాధించి జాతీయస్థాయిలో ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్న ముప్పన రమణారెడ్డికి చెందిన నాలుగున్నర ఎకరాల జీడిమామిడి తోటలను ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ఉమామహేశ్వర మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల క్రితం బాపట్ల కు చెందిన జీడి మామిడి పరిశోధన కేంద్రం రూపొందించిన జీడి మామిడి మొక్కలను సేద్యానికి వాడి శాస్త్రవేత్తల సూచనలు సలహాలు మేరకు యాజమాన్య పద్ధతులను పాటించుట ద్వారా అత్యధిక దిగుబడి సాధించి జాతీయస్థాయిలో ఉత్తమ రైతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు అన్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించుట ద్వారా హెక్టారుకు 1600 కేజీల నుండి 2000 కేజీల వరకు దిగుబడి సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ డాక్టర్ జి. స్రవంతి (యటమాలజీ) సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి వేణుగోపాలకృష్ణ

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.

మంగళవారం రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి 1.64 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాలను, వ్యవసాయ సాగులో అత్యంత సాంకేతిక విధానం గ్రామాల్లోని రైతులకు తెలిపేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసామని మంత్రి పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రాజవోలు గ్రామంలో రు. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రు.20.80 లక్షలతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభించుకున్నామన్నారు. రాజవోలు గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జల జీవన్ పథకం ద్వారా రు.61.80 లక్షల రూపాయలతో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించామన్నారు. తొలుత బొమ్మూరు టిడ్కో గృహాల సముదాయం వరకు రు. 40 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్.ఈ పాండురంగారావు, డీఈ శేషగిరిరావు, ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, ఏఈ సంపత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణ జాప్యంపై అధికారుల అసంతృప్తి

విశాలాంధ్ర - రాజానగరం : నాడు నేడులో నిధుల్లో భాగంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో నిర్మించనున్న అదనపు తరగతి గదులు నిర్మాణం పది పరీక్షలు నాటికి సిద్ధం చేయాలని రాజమహేంద్రవరం ఉప విద్యాశాఖాధికారి ఇవివిఎన్ ఎస్ఎన్. బిఎల్. నారాయణ అన్నారు. మండల కేంద్రమైన రాజా

నగరంలోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా నాడు నేడు నిధులతో గత విద్యాసంవత్సరం నుండి నిర్మాణ దశలో ఉన్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణం దశలో ఉండడం, జరుగుతున్న జాప్యం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలలో జరిగే పదో తరగతి పరీక్షల సమయానికి ఆ భవనాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న 8,9వ తరగతి విద్యార్థులను పరిశీలించి పలు ప్రశ్నలు అడిగారు. సిలబస్ ప్రకారం పాఠ్యాంశాల బోధన మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు దిద్దుబాటు (కరెక్షన్) పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం.రామన్న దొర, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో కొనుగోలు బుధవారం ప్రారంభం ఉదయం 8:30 గంటలకు ప్రారంభం అవుతుందని దేవరపల్లి పొగాకు వేలం నిర్వాణాధికారి జి జి ఎల్ కే ప్రసాద్ తెలిపారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలంలో ప్రస్తుతం ఆరు పొగాకు కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించుకుని వేలంలో

పాల్గొంటున్నాయన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో వేలం నిర్వహణకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో 6.61 మిలియన్ కిలోలు అనుమతి ఇచ్చామని ప్రస్తుతం వాతావరణంలో 7.8 మిలియన్ కిలోలు ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామని ప్రసాద్ తెలిపారు. తొర్రేడు ప్రాంతంలో పండించే బ్లాక్ సాయిల్ పొగాకు ఈ సంవత్సరం రెండు పాయింట్ ఒకటి 8 విలియం కిలో అనుమతి ఇచ్చామని ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా 2.5 మిలియన్ కిలోలు ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమహేంద్రి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో స్థానిక రత్నంపేట స్లమ్ ఏరియాలో ప్రత్యేక సేవ శిబిరం ఐదవ రోజులో భాగంగా పర్యావరణ పరిరక్షణ - మొక్కలు నాటడంపై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్

టి.కే. విశ్వేశ్వర రెడ్డి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తో రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మనం నివసిస్తున్న భూమి గ్లోబల్ వార్మింగ్ కి ఇప్పుడు ఎంతగానో గురవుతుందని అందు వలన ప్రపంచ ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ చేస్తేనే గ్లోబల్ వార్మింగ్ తగ్గుతుందని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. యూనిట్1 పి.ఓ డి.వి. వెంకటరావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే.ఎస్.వి సుధారాణి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ భరత్ వ్యాఖ్యలను ఖండించిన టిడిపి- జనసేన

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : నీతి మాలిన రాజకీయాలు చేస్తున్న రాజమండ్రి ఎంపీ భరత్ రామ్ కేవలం రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవ్వగా తమ సమస్యలను గాలికి వదిలేశారని, తమ నియోజకవర్గానికి వస్తే చెప్పులతో సమాధానం

చెప్పేందుకు రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) అన్నారు. సుబ్రహ్మణ్య మైదానంలో సోమవారం రాత్రి ఎంపీ భరత్ రామ్ నిర్వహించిన సిద్ధం సభలో ఆదిరెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు. తన తండ్రి వయస్సు ఉన్న ఆదిరెడ్డి అప్పారావును అవమానించే విధంగా చేసిన చేష్టలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఎంపీగా గెలిసిన తర్వాత ఎప్పుడైనా మిగిలిన నియోజకవర్గాలకు వెళ్ళావా, ఎందుకు వెళ్ళలేకపోయావు అంటూ ధ్వజమెత్తారు. జనసేన రాజమండ్రి సిటీ ఇన్‌చార్జి అత్తి సత్యనాయణ మాట్లాడుతూ వలంటీర్లకు తాము వ్యతిరేకం కాదన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, చేసిన అభివృద్ధి పై శ్వేతపత్రం ప్రకటించాలని ఎంపీ భరత్ ను అత్తి సత్యనాయణ డిమాండ్ చేశారు.

సీఎం జగన్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : పేదల సొంతింటి కలను సాకారం చేసిన జగన్ ను మరోసారి సీఎంగా గెలిపించుకునేందుకు కృషి చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే, కొవ్వూరు ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన గ్రామపంచాయతీ, సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షుడు. గంటి వెంకట సుధాకర్ ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ అందాలన్నా, భవిష్యత్తులో రూ.3000లకు పెన్షన్ పెరగాలన్న. అమ్మ ఒడి, రైతుభరోసా. వైయస్సార్ ఆసరా. వైయస్సార్ చేయూత. విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ పథకాలు పొందాలంటే రానున్న ఎన్నికల్లోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, వైస్ఎంపీపీ సాన బోయిన నాగేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు. సంసాని నాగేశ్వరరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ మోకా చంద్ర నాగరత్నం. జిల్లా ప్రచార ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి గిడ్ల శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు జగడం బాలయ్య, సొసైటీ అధ్యక్షులు, జగడం బాలయోగి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పరమట మోహన్రావు, సచివాలయం కన్వీనర్ వజ్రపు వెంకటరమణ. నీలం బాలయోగి. ధారా వెంకటరమణ నీలం బాలయోగి. అయితా బత్తుల శ్రీను బాబు, నల్లా రాంబాబు, సంగాని పోతురాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచడమే స్వీప్ లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్రంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83 శాతం పైగా పోలింగ్ నమోదు లక్ష్యంగా ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్) సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ఎంపీడీఓ మాదిరెడ్డి ఉషారాణి అన్నారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం ఆమె ఓటరు అవగాహనా కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ ఉషారాణి, ఈఓపీఆర్డి రాజశేఖర్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 79.77 శాతం పోలింగ్ నమోదు కాగా జాతీయ స్థాయిలో 69 శాతం పోలింగ్ నమోదైందన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో 83 శాతం పైగా పోలింగ్ నమోదు కావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. ఓటు హక్కు కల్గిన ప్రతీ ఒక్కరూ ఎన్నికల పోలింగ్లో భాగస్వాములై పోలింగ్ శాతాన్ని పెంచాలని వారు కోరారు. అనంతరం ఓటు హక్కు వినియోగం, ఎన్నికల పోలింగ్ సరళి తదితర అంశాలపై అవగాహన కల్పించి, గ్రామానికి చెందిన ఇరువురు సీనియర్ సిటీజన్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చౌదరి, శర్మ. పంచాయతీ కార్యదర్శి నక్కా సూర్యన్నారాయణ మూర్తి, లక్ష్మి రాధాకృష్ణ ప్రవల్లిక, వీఆర్ ఓలు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - పోలవరం : ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా పట్టిసీమ శివరాత్రి ఉత్సవాలలో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జంగారెడ్డిగూడెం ఆర్డీఓ, ఉత్సవ కమిటీ చైర్మన్ కె.అద్దయ్య అధికారులను ఆదేశించారు. పట్టిసీమలో భద్రకాళీ సామెత శ్రీ వీరేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై మంగళవారం పట్టిసీమలో అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అద్దయ్య మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమ శివరాత్రి ఉత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు భక్తులు గోదావరి నది దాటి ఇసుక తిన్నెలపై నడిచి ఆలయానికి భక్తులు చేరుకుంటారని, ప్రస్తుతం ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఇసుక తిన్నెలపై గొనె సంచులు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలనీ, వాటితో పాటు తాగునీటికి ఎక్కడా ఎద్దడి రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా క్యూ లైన్ల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా సక్రమంగా నిర్వహించి ప్రతీ ఒక్క భక్తునికి చక్కని దర్శనం కలిగించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రదేశాలలో బొట్లు, గత ఈతగాళ్లను 24 పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. . ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న దృష్ట్యా పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యమని భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అందుకు తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నదీ స్నానం ఘాట్లు, పిండ ప్రధానం ఘాట్లు, మహిళల స్నానాల ఘాట్లకు మార్గాలు తెలియజేసే బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులను నదిని దాటించే సమయంలో ఫెర్రీ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవాల సమయంలోను, అనంతరం పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. ఉత్సవాల రాత్రి సమయాలలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే మూడు రోజులలో పోలవరం, గూటాల, పట్టిసీమ గ్రామంలో మద్యం దూకాణాలు తెరచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. అనంతరం ఫెర్రీ, ఖ్యు లైన్లు, ఇతర ఏర్పాట్లను ఆర్డీఓ పరిశీలించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి, ఆలయ ఈఓఎస్. సంగమేశ్వర శర్మ, ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొచ్చెర్ల కోట వెంకట జగన్నాధం , దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, మండలాధ్యక్షులు వెంకటరెడ్డి, తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాన్స్జెండర్లుకు స్వీప్పై అవగాహన

విశాలాంధ్ర - భీమవరం : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ ద్వారా ఓటువేసే విధానాన్ని, ఇవీయం పనితీరును ట్రాన్స్జెండర్లు శ్రీనిధి, మాగిలకు మంగళవారం అవగాహన కల్పించారు.స్ఫూర్తి పొందిన ట్రాన్స్జెండర్స్ మాగి, శ్రీనిది తాము తప్పక ఓటు వేస్తామని అందరూ తప్పకుండా ఓటు వేసి ఈ ఎన్నికల పండుగను అత్యంత సంతోషంగా జరుపుకోవాలని వారు కోరారు.

జయహో బీసీసభకి తరలిన నేతలు

విశాలాంధ్ర - రాజోలు : గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట మంగళవారం జరిగిన 'జయహో బీసీ' సభకు రాజోలు నియోజకవర్గం నుండి టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళారు. టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు దిగా మంగళగిరి తరలివెళ్ళారు. 'జయహో బీసీ' అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, రాజోలు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు అనుచూరి పురుషోత్తం, బీసీ నాయకులు జగదీష్, మానుకొండ ప్రసాద్, అంతర్వేది పాలెం పుల్లయ్య, సూరిబాబు, నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - కాకినాడ : నియోజకవర్గంలోని ఇంద్రపాలెం గ్రామం నుంచి సుమారు 60 మంది పంతం నానాజీ, పంచకర్ల సందీప్ సమక్షంలో జనసేన పార్టీలో మంగళవారం చేరారు. గంగరాజు నగర్ రోడ్ నెం.1లో కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామం యువకులు, పెద్దలు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన-టీడీపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీకి వారి పూర్తి మద్దతు తెలుపుతూ ఇంద్రపాలెం గ్రామ కమిటీ జనసేన పార్టీ నాయకులు అధ్వర్యంలో స్థానిక పెద్దలు బోల్లే భవాని శంకర్ నాయకత్వంలో సుమారు 60 మంది పంతం నానాజీ, జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ దా పంచకర్ల సందీప్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి, ఇంద్రపాలెం గ్రామ కమిటీ సభ్యులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైసీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర - పి గన్నవరం : వైకాపా ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని గోదావరి జిల్లాల వైకాపా కోఆర్డినేటర్, రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డి సూచించారు. పి గన్నవరం మండలంలోని చాకలి పాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైసీపీ శ్రేణుల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ ఐదేళ్లుగా పేద ప్రజలకు చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికలలో వైకాపాను గెలిపించేందుకు కృషి అదే తరుణంలో వచ్చే ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి కాకపోతే జరిగే నష్టాన్ని కూడా ప్రజలకు వైకాపా కార్యకర్తలు వివరించాలన్నారు. అదేవిధంగా పి గన్నవరం నియోజకవర్గం నుండి వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా విప్పర్తి వేణుగోపాలరావు పోటీ చేస్తారని ఆయనను గెలిపించుకునేందుకు వైకాపా కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని అన్నారు. పి గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తున్నప్పటికీ వైకాపా గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరు కాని చిట్టి : ఈ సమావేశానికి వైకాపా అగ్రనేత మిధున్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనప్పటికీ పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు హాజరు కాలేదు. కొన్ని రోజులుగా ఆయన ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటున్నప్పటికీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే చిట్టిబాబు దూరంగా ఉండటం పట్ల ఎన్నికలలోపు పార్టీ మారతారేమోనని నియోజకవర్గ ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు చేపడు తున్నట్లు పోలవరం డీఎస్పీ, జంగారెడ్డిగూడెం ఇన్ చార్జి డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి తెలియచేశారు. జంగారెడ్డి గూడెం పట్టణంలో సోమవారం సాయంత్రం, మండలంలోని పుట్లగట్లగూడెంలో మంగళవారం పారామిలటరీ ఫోర్స్, పోలీసులతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ కు 80 మంది పారామిలటరీ ఫోర్స్‌ను నియమించడం జరిగిందన్నారు. సోమవారం మార్చి ఫాస్ట్ నిర్వహించారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తామున్నా మనే చెప్పేందుకు ఈ మార్చ్ ఫాస్ట్ అన్నారు.ఆసాంఘిక శక్తులను చెలరేగకుండా అదు పులో ఉంచేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడు తుందన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసుకోవాలని ఆయన సూచించారు. జంగారెడ్డిగూడెం పట్టణంతో పాటు అన్ని మండలాల్లో మార్చ్ పాస్ట్ ప్రక్రియ నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో సీఐ పి.రాజేష్, ట్రాఫిక్ ఎస్సై రం గయ్య, ఎస్సై పి. జ్యోతిబస్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - కరప : మండలంలోని పాతర్లగడ్డ గ్రామంలో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం హెచ్‌డబ్ల్యుసి భవనంలో గ్రామ సర్పంచ్ ఏసుబాబు అధ్యక్షతన నిర్వహించనున్నట్టు మండలం మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక రోగులు షుగర్ పేషెంట్లు హార్ట్ కంప్లైంట్ ఉన్నవారు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - నిడదవోలు: నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆర్యవైశ్య మహిళా సంఘం ఫాస్ట్ ప్రెసిడెంట్ కొనకల్ల శేష అన్నారు. ఈ నెల 8న మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పచ్చి పులుసు వీర్రాజు కావమ్మ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మహిళా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళల విశిష్టతను వివరించారు. అనంతరం రాజకీయంగా ప్రతిభ చూపిన నిడదవోలు మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్ చిలకల శారదాదేవిలను సన్మానించారు. ఈ సందర్భంగా మూడు ఫ్రీ హౌసింగ్ 40 లక్కీ డిప్పీలకు విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమం లో జల్లూరి నాగపుష్పావతి, సెక్రెటరీ కందగట్ల భాగ్యలక్ష్మి,ట్రెజరర్ బోనగిరి పద్మజ, వైస్ ప్రెసిడెంట్ పద్మశ్రీ వనిత, జాయింట్ సెక్రెటరీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేమే అసలైన జనసైనికులం

విశాలాంధ్ర - జగ్గంపేట : మేమే అసలైన జనసైనికులం అని గండేపల్లి, జగ్గంపేట, గోకవరం మండల పార్టీల అధ్యక్షులు గొన శివ, మరిశే రామకృష్ణ, ఉంగరాల మణిరత్నం పేర్కొన్నారు. జగ్గంపేట రావులమ్మ తల్లి అలయం వద్ద మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తు ధర్మాన్ని పాటించి పార్టీ వెంటే ఉంటామన్నారు. 5ఏళ్లుగా పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జీ పాఠంశెట్టి సూర్యచంద్రతో పార్టీని బలోపేతం చేశా మన్నారు. ఏవ్వరూ కూడా ఏరోజూ పార్టీ కోసం కష్టపడలేదని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో రామవరం ఎంపీటీసీ శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

నరసింహంని కలిసిన ఉపసర్పంచ్

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఉపసర్పంచ్ బందారు రాజా తన అనుచరులతో కలిసి మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ తోట నరసింహంకు మంగళవారం మద్దతు ప్రకటించారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు వర్గంగా ఉన్న రాజా బైక్‌లతో ర్యాలీ నిర్వహించి కిర్లంపూడి మండలం వీరవరం నరసింహం నివాసం వద్దకు వెళ్లి కలిశారు. ఆయన వెంట చిట్టిమాని సత్యన్నారాయణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అమలాపురం శాంతిదూత కుడుపూడి

విశాలాంధ్ర - అమలాపురం : కులఘర్షణలను దూరంచేసి అమలాపురాన్ని శాంతివనంగా తీర్చిదిద్దిన శాంతిదూత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి అని, భవిసత్తు తరాలలో కూడా ఆయన్ని గుర్తు పెట్టుకుంటామని వైకాపా ఉభయ గోదావరి జిల్లాలు ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి మిదున్‌రెడ్డి కొనియాడారు. స్థానిక గడియారం స్తంభం సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కుడుపూడి చిట్టబ్బాయి కాంస్య విగ్రహాన్ని మిదున్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షతన జరిగిన సభలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ కుడుపూడి చిట్టబ్బాయి మంచి మనిషని, కులాల అమలాపురాన్ని శాంతి వనంగా చేసారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ చింతా అనూరాధ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, రాపాక వరప్రసాద్,, కొండేటి చిట్టిబాబు విప్పర్తి వేణుగోపాల్, గొల్లపల్లి సూర్యా రావు చెల్లుబోయిన శ్రీనివాస్, హితకారినే సమాజ్ చైర్మన్ కాశి బాల మునికుమారి, పినిపే శ్రీకాంత్, సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, రాష్ట్ర మహిళ కార్యదర్శి దేవరపల్లి గీత, గెద్దం సంపదరావు, గన్నవరపు శ్రీనివాస్, గోవ్వాల రాజేష్, కుడుపూడి దొమ్మేటి రాము, వెంకట రమణ తదితరులున్నారు.

ఓటు హక్కుని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఓటరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అంగర సబ్‌ఇన్స్పెక్టర్ అందేపరదేశి సూచించారు. కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామ సచివాలయం వద్ద అంగర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ రికార్డులలో సమస్యాత్మక గ్రామాలలో ఎన్నికల రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారని ఎస్ఐ పేర్కొన్నారు. ఎన్నికల్లో పోలీస్ కేసు నమోదు అయితే ఎప్పుడు ఎన్నికలు జరిగినా ముందుగా అరెస్ట్ చేస్తారని ఆయన హెచ్చరించారు. ఎన్నికల గొడవలలో నమోదు అయిన కేసులు జీవితాంతం వెంటాడుతాయని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి శ్రీనివాస్, పాలరాజు, మహిళా పోలీస్ ఉమాదేవి, కానిస్టేబుల్ నట్రాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోటీకి అవకాశమివ్వాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : గోపాలపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారిని సిర్రారాము కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు, దేవరపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వెలగ రామకృష్ణ, కొవ్వూరు కాంగ్రెస్ నగర అధ్యక్షులుబాబ్జి, బుజ్జిబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

18 రకాల చేతివృత్తులకు శిక్షణ

విశాలాంధ్ర - దేవరపల్లి : విశ్వకర్మ యోజన ద్వారా మహిళలు జీవనోపాధి పొంది ఆర్థికంగా మరింత బలపడాలని రాష్ట్ర బీజేపీ మోర్చా మహిళా అధ్యక్షురాలు ఇండియన్ రైల్వే పీఎస్సీ మెంబర్ బొల్లిన నిర్మలకిషోర్ పేర్కొన్నారు మండలంలోని ఎర్నగూడెంలో పార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన మహిళలకు ట్రైనింగ్ సర్టిఫికెట్లను మంగళ వారం ఆమె అందజేశారు ఈ సందర్భంగా పార్డు స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షుడు కారుమంచి గణేష్ అధ్యక్షతన జరిగిన సభలో నిర్మల కిషోర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది అని అన్నారు. ముఖ్యంగా విశ్వకర్మ యువజన ద్వారా మహిళలకు 18 రకాల చేతివృత్తులకు సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్టు ఆమె తెలిపారు. మహిళలు విశ్వకర్మ యోజనలో చేరి తమకు నచ్చిన వృత్తిలో శిక్షణ పొందవచ్చు అని ఆమె సూచించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - నిడదవోలు : వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు రోటరీక్లబ్‌ఆఫ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో శ్రీమతి రాజేశ్వరీ రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక రాయిపేటలోని శ్రీ రామా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. రొటేరియన్ ఉజ్జిన జవహార్ లాల్ నెహ్రూ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా భూపతి ఆదినారాయణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగం లో సెల్,టేబ్, కంప్యూటర్ల వినియోగం పెరిగిందని దాని ప్రభావం ఎక్కువగా కంటి చూపు పైనే పడుతోందని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు నిర్వహించకోవా డం ద్వారా కళ్ళను పరిరక్షించు కోవచ్చాన్నారు. ఈ శిబిరంలో 256మందికి నేత్ర పరీక్షలు నిర్వహించివీరిలో 52 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళుఅందచేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు పోలదాసు శ్రీనివాసరావు, గుంటుపల్లి శివకుమార్, చిక్కాల రాజా, కొత్తపల్లి నాగేశ్వరరావు, గొన్నబత్తుల రామారావు, కాళ్ళ రాంబాబు, పొన్నా సుబ్రహ్మణ్యం, గోపిరెడ్డి శ్రీనివాస్, రామచంద్ర రావు రోటీరియన్స్ పాల్గొన్నారు.

సమానభావంతో చిన్నారులను పెంచాలి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో విజయం సాదిస్తున్నారని, ఈ నేపథ్యంలో చిన్నారులను సమాన భావంతో పెంచాలని డాక్టర్ వినయ్, సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని దివాన్ చెరువు, మల్లంపూడి గ్రామంలో సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పెంపకంలో ఆడ,మగ ఇద్దర్నీ సమభావనతో పెంచితే చిన్న నాటి నుంచి సమాజంలో మంచి, చెడు తెలుస్తాయన్నారు.తమ సంస్థ అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతులు సదివినియోగం చేసుకోవాలని తద్వారా మల్లంపూడి గ్రామానికి ఓ ప్రత్యేకత సంతరించుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకురాలు ఈపురి దుర్గ, ఫౌండేషన్ సభ్యులు మీన, కుమారి,నాగమణి,55మంది మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి ఓవరమని అటువంటి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని ఏపీసీఎన్ఎఫ్ జిల్లా డిపిఎం బి.తాతారావు అన్నారు. మండలంలోని రాజానగరంలో ఐకేపీ ఏపిఎం కె.హేమ నాగలక్ష్మి అధ్యక్షతన సెర్ప్,ఎన్ఆర్ఎల్ఎం, ఏపీసిఎన్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో కృషి సఖి శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో పెను మార్పులు తీసుకువచ్చేందుకు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అడిషనల్ డిపిఎం ఎం.మహ బాబ్‌వల్లీ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందించేందుకు కొంతమంది సిబ్బందికి అవసరమైన శిక్షణను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఐదు రోజులు శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. ఐకేపీ ఏపిఎం కె.హేమ నాగలక్ష్మి మాట్లాడుతూ వ్యవసా యరంగంలో మహిళలను ముందుకు తీసుకువెళ్లేందుకు సఖి శిక్షణ తరగతులు దోహద పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ లివిలిహుడ్ డిపిఎం హేమంత్, ఐకేపీ ఏపిఎం హేమ, నాగలక్ష్మి, ఏపీసిఎన్ఎఫ్ ట్రైనిలు సతీష్, వరలక్ష్మి, పాల్గొన్నారు.

16న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - తాళ్ళపూడి :మండల కేంద్రమైన తాళ్ళపూడిలో సేవలకు చిరునామాగా వుండే మండల ఆర్య వైశ్య సంఘం నాయకులు సింహాద్రి జనార్దన్ రావు సహకారంతో పలు సేవా సంస్థలు, మండల ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ నేతృత్వంలో రక్తదానం, వైద్య శిబిరాన్ని ఈ నెల 16 న నిర్వహిస్తున్నట్టు నిర్వాహక బృందం అధ్వర్యంలో గోడ పత్రిక, కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. సమాచారం తెలుసుకున్న ప్రతి ఒక్కరూ ఈ శిబిరానికి తీసుకువచ్చి రక్తదాన శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, గతం లో ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తం 50 మందికి పైగా సకాలం లో అందించి ప్రాణాలు కాపాడామని ఏఎస్ఓ జోడాల తెలిపారు. ఈ కార్యక్రమం లో గోకవరపు బాబులు, జనహిత ప్రతినిధులు గోకవరపు మాణిక్యం, జె.ప్రమోద్ కుమార్, నందన ఫౌండేషన్ ప్రతినిధులు దేవరపల్లి రవి, చంద్రశేఖర్, దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధి చిన్నూ పాల్గొన్నారు.

నేటి నుంచి మహాశివరాత్రి ఏర్పాట్లు

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లు 6వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. 6వ తేదీ బుధవారం ఉదయం అంకురార్పణ ధ్వజారోహణంతో ప్రారంభంకాగా మధ్యాహ్నం పసుపు కొట్టడం, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని రాజరాజేశ్వరి అమ్మవారిని పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెగా అలంకరించి రాత్రి ఎనిమిది గంటలకు దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో పాత్రికేయులకు తెలిపారు. ఈ మహాశివరాత్రి మహోత్సవాలు 11వ తేదీతో ముగుస్తాయన్నారు.